ఏకేటీపీ పాఠశాలకు మహర్దశ



ఏకేటీపీ హైస్కూల్లో నూతనంగా నిర్మిస్తున్న భవనాలు

గుడివాడటౌన్: పట్టణంలో గల ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు మున్సిపల్ బాలికల పాఠశాలకు మహర్దశ పట్టనుంది. ఈ పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఓ పక్క లక్షలాది రూపాయలు వివిధ రూపాల్లో అందిస్తోంది. మరో పక్క కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకానికి ఈ పాఠశాల ఎంపికైంది. దీంతో భవిష్యత్తులో ఈ పాఠశాల రూపురేఖలు మారనున్నాయి. పట్టణంలో 1950లో ప్రారంభించిన ఈ పాఠశాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడుస్తోంది. 6 నుంచి 10 తరగతులకు విద్య అందిస్తున్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 625 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాల బాగా ఆర్థికంగా వెనుకబడిన వారు నివసిస్తున్న ప్రాంతంలో ఉండటంతో పేద విద్యార్థుల చదువుకు కేంద్రంగా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా తొలివిడత రూ.21 లక్షలు ఈ పాఠశాలకు మంజూరు చేశారు. ఆ నిధులతో అదనపు తరగతి గదులు నిర్మించాలని ఆలోచిస్తున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఈ పాఠశాలను సందర్శించిన సమయంలో అదనపు గదులు అవసరాన్ని ప్రధానోపాధ్యాయులు ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే నాని ఆ విషయాన్ని ఎంపీ వల్లభనేని బాలశౌరి దృష్టికి తేగా ఆయన సీఎస్ఆర్ నిధుల నుంచి మరో రూ.42 లక్షలు మంజూరు చేశారు. దీంతో మొత్తం 9 అదనపు గదుల నిర్మాణం చేపట్టారు.ఈ పనులు జరుగుతున్న సమయంలో నాడు–నేడు ఫేజ్–2 లో భాగంగా రూ.17 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తాయని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

పీఎంశ్రీ పథకం కింద రూ.1.34 కోట్ల నిధులు

ఇదిలా ఉండగా కేంద్రప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకం కింద ఏకేటీపీ హైస్కూల్‌కు సుమారు రూ.1.34 కోట్ల నిధులను ఐదేళ్ల కాలంలో అందిస్తుంది. వాటితో పాఠశాల అదనపు గదులు, లైబ్రరీ, ప్రయోగశాలలు, క్రీడల అభివృద్ధి, క్రీడా వస్తువులు, ఆర్ట్స్ రూమ్, డిజిటల్ బోధనా ప్రయోగశాల వంటివి ఏర్పాటు చేస్తారు. దీంతో అత్యంత పేద విద్యార్థులు చదువుకుంటున్న ఈ హైస్కూల్‌లో అత్యంత విలువైన మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఈ నిధుల విడుదలతో పాటు ఈ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కూడా ఉంటుంది. తద్వారా ఏకేటీపీ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది.

అన్ని వసతులు సమకూరుతాయి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు–నేడు పథకం ద్వారా రూ.21 లక్షలు, ఎంపీ నిధులు రూ.42 లక్షలతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. వీటికి తోడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో అత్యున్నతంగా అన్ని వసతులు ఏర్పాటుచేస్తాం. విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలతో విద్యను అందిస్తాం.

–ఎం.ఉమామహేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు, ఏకేటీపీ హైస్కూలు

అధునాతన విద్య అందుబాటులోకి వస్తుంది



రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో 8వ తరగతి నుంచి ట్యాబ్‌ల ద్వారా డిజిటల్ విద్యావిధానాన్ని అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పాఠశాలలో అన్ని వసతులు సమకూరుస్తున్నాం. ఈ పాఠశాల విద్యార్థులకు అధునాతన విద్య అందుబాటులోకి వస్తుంది.

– వి.మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- వీరాయిలంకలో గడప గడపకు మన ప్రభుత్వం



నిడుమోలులో మహిళకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

నిడుమోలు(మొవ్వ): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం నిడుమోలు పంచాయతీ పరిధిలోని వీరాయిలంకలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పథకాల అమలు తీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని, చెప్పింది చేశాం కాబట్టే ప్రతి ఇంటికి రాగలుగుతున్నామన్నారు. జగన్ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సువర్ణ పాలనను భ్రష్టు పట్టించేందుకు చంద్రబాబు కుయుక్తులు పన్నుతున్నాడన్నారు. రానున్న రోజుల్లో సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని మరలా అధికారంలోకి తీసుకు రావాలన్నారు. అంతర్గత రహదారులు అభివృద్ధి చేయాలని కొందరు గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, వైస్ ఎంపీపీలు డొక్కు వెంకటేశ్వరరావు, కందుల వెంకట కోటేశ్వరరావు (కొండలు), గ్రామ సర్పంచి కొమరగిరి అంజిలి, పీఏసీఎస్ చైర్మన్ పుట్టి రామకృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ చిన్నం రత్నాబాయి, ఉపసర్పంచ్ డొక్కు మురళి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయులు, ఎంపీడీవో జి. సుధాప్రవీణ్, పార్టీ కన్వీనర్ గొరిపర్తి వెంకటేశ్వరరావు, నాయకులు వరిగంజి నిరంజనరావు, పామర్తి గంగాధరరావు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్
- ఆటపాకలో గడప గడపకు మన ప్రభుత్వం



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కైకలూరు: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఆటపాక గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మూడున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు డ్రెయినేజీ సమస్యను ప్రస్తావించారు. దీంతో ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు బత్రాజు శివాజీ, మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, నాయకులు కన్నా రమేష్, తలారి జాన్, కన్నా సాంబయ్య, సింగంశెట్టి రాము, కూనవరపు సతీష్, కుమ్మరిగుంట మదన్, పాజెం కిరణ్, వంగలపూడి విజయ్, రామిశెట్టి బుజ్జి, బందా నారాయణ, మునలయ్య, వేల్పూరి చంద్రయ్య, తమ్మిశెట్టి కొండ, గుమ్మా మునునూరి శ్రీను, చావలిపాడు శ్రీను,ముక్కెళ్ల పెద్దిరాజు, వడ్లాని సుబ్బారావు, పీఆర్ డీఈఈ సురేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఏలూరు రేంజ్ డీఐజీని కలిసిన ఎమ్మెల్యే డీఎన్నార్



ఏలూరులో డీఐజీ అశోక్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: నూతనంగా ఇటీవల విధులు చేపట్టిన ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్, జాయింట్ కలెక్టరు బి.లావణ్యవేణిలను వారి కార్యాలయాల్లో కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిని సత్కరించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. నియోజకవర్గ పరిస్థితులను వారికి వివరించారు.

ముస్లింలకు రంజాన్ తోఫా..

ముస్లింలకు అల్లా దయ ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యేదూలంనాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కై కలూరు పెద్ద మసీదులో ముస్లింలకు రంజాన్ తోఫా ప్యాకెట్లు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడివి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, రఫీ, పీఏసీఎస్ అధ్యక్షులు పంజా రామారావు,'పపట్టణ సీఐ నాగరాజు, ఎస్ఐ జ్యోతిబసు, దండే రవి ప్రకాష్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

కలిదిండిలో...

ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) తనయుడు వీర శ్యామ్ ఫణికుమార్ కలిదిండి మసీదుల్లో ముస్లింలకు రంజాన్ తోఫా ప్యాకెట్లు అందించారు. జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ చాంద్ బాషా, ఎంపీటీసీ సభ్యులు నీలి సుమన్, మండల కో–ఆప్షన్ సభ్యులు ఆఫీస్, నాయకులు చిట్టూరి బుజ్జి, కందుల వెంకటేశ్వరరావు, మసిముక్కుల వెంకటేశ్వరరావు, నీలపాల వెంకటేశ్వరరావు, ఆకుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బాధిత కుటుంబానికి సాయం



పామర్రు: స్థానిక ఎంపీటీసీ రెండో సిగ్మెంట్ 8వ వార్డులోని ఆర్‌హెచ్ నగర్‌లో నల్లబోతుల కొండమ్మకు చెందిన పూరిల్లు బుధవారం రాత్రి అగ్నిప్రమాదానికిగురై పాక్షికంగా కాలిపోయింది. ఈ నేపథ్యంలో పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం, నిత్యావసరాలను అందజేశారు. వార్డు మెంబరు ఆరేపల్లి శ్రీనివాసరావు రూ.2 వేల ఆర్థిక సహాయం అందజేశారు. విజయవాడ కృష్ణా మిల్క్ యూనియన్ జిల్లా ట్రస్ట్ బోర్డు సభ్యులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి లలిత బ్రాండ్ బియ్యం కట్టను నిత్యావసరాలను అందజేశారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు భోగిన వెంకటేశ్వరమ్మ, టీ శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, నాయకులు కూసం పెద వెంకటరెడ్డి, 7వార్డు సభ్యులు యార్లగడ్డ శ్రీను, బొమ్మారెడ్డి మాధవరెడ్డి, వలంటీర్ కోటి ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు అందజేత

గుడివాడ టౌన్: గుడివాడ వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు తిరివీధి వెంకట సుబ్బారావు తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వారికి ఎండ వేడిమి తట్టుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పెరుమాళ్ల తిరుమల శేష బాలాజి జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకట సుబ్బారావు సౌజన్యంతో ఈ ఏర్పాటు చేశామన్నారు. రీజినల్ చైర్ పర్సన్ తాతా పద్మలత, జోన్ చైర్ పర్సన్ కటకం శ్రీ మహాలక్ష్మి, పూర్వ అధ్యక్షుడు సామి రామ్మోహనరావు, కొనకళ్ల సీతయ్య, తాళ్లూరి సుబ్బారావు, కె.ప్రసాదు, ఎస్.ప్రసాదు, హనుమంతరావు పాల్గొన్నారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ



గుడివాడ టౌన్: శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ రీజినల్ చైర్మన్ వైవీ కృష్ణారావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సీసీఎస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ సతీష్‌కుమార్ ప్రారంభించారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండటంతో బాటసారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్, సభ్యులు గాజుల తాతారావు, ఎన్టీఆర్ స్టేడియం సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహారావు, కె. హరిబాబు, బొగ్గారపు తిరుపతయ్య, కె.రామకృష్ణ, ఎం సత్యం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ సభలు

ముదినేపల్లి రూరల్: మండలంలో ఈ నెల 14 నుంచి కొనసాగుతున్న గ్రామ సభలు గురువారంతో ముగిశాయి. మండలంలోని 32 గ్రామాల్లో ఈ సభలు జరగ్గా చివరిరోజైన గురువారం వణుదుర్రులో గ్రామసభతో సభలు ముగిశాయి. ఈ సభలో స్థానికంగా ఉన్న పలు సమస్యలను గుర్తించి ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించాలని కోరారు. సర్పంచ్ ఈడే నాగమణి, ఎంపీటీసీ సభ్యుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శరవేగంగా ఉపాధి హామీ పనులు



గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు మండల మేనేజర్ సుధాకరరెడ్డి తెలిపారు. ప్రతిరోజూ సగటున 130 నుంచి 150 మంది కూలీలకు పనులు చూపుతున్నామన్నారు. వాతావరణం అనుకూలంగా ఉండటంతో ప్రభుత్వ స్థలాల్లో కంప తొలగింపు, పంట బోదుల మరమ్మతులు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు గుజ్జుల లాజరు, వసంతల కృష్ణ తదితరులు పనులను పరిశీలించారు.

నిప్పుతో చెలగాటం వద్దు

కైకలూరు: నిప్పు ఎంత ఉపయోగమో అంతే ప్రమాదమని కైకలూరు అగ్నిమాపక సిబ్బంది అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు కైకలూరు ఫైర్ స్టేషన్ వద్ద స్థానిక నేషనల్ స్కూల్ పిల్లలకు అగ్నిమాపక వాహనంలోని వివిధ పరికరాల ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణలో ఉపయోగించే రసాయనాలను చూపించారు. అగ్నిప్రమాద నివారణ కరపత్రాలు పంపిణీ చేశారు. కై కలూరు ఫైర్‌స్టేషన్ సిబ్బంది సీహెచ్ శ్రీనివాసరావు, ఎం.రవీంద్రబాబు, ఆర్.మురళీకృష్ణ, ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయుడు డీవీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైద్యంపై భరోసా కల్పించడమే లక్ష్యం

డీఎం హెచ్ఓ గీతాబాయి



పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న డీఎం హెచ్ఓ గీతాబాయి

పామర్రు(పమిడిముక్కల): గ్రామీణ ప్రాంతాల్లో వైద్యంపై భరోసా కల్పించేందుకే ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ (ఎఫ్‌పీసీ)ను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తోందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జీ గీతాబాయి అన్నారు. పమిడిముక్కల మండల మంటాడ సచివాలయంలో నిర్వహిస్తున్న ఎఫ్‌పీసీ కార్యక్రమాన్ని గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్నవైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటి వద్దకే వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గీతాబాయి మాట్లాడుతూ పీహెచ్‌సీలో ఉన్న ఇద్దరు వైద్యులలో ఒకరు పీహెచ్‌సీలో ఉండి వైద్య సేవలను అందించాలని, మరొకరు ఎఫ్‌పీసీ కింద వైద్యం చేయాలన్నారు. ఇలా ఒక రోజు ఒక డాక్టరు, మరొక రోజున రెండో డాక్టరు వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉదయం ఓపీ చూడడం, మధ్యాహ్నం ఇంటికే పరిమితమైన రోగులను చూడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 14 రకాల పరీక్షలు చేస్తారని, 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నెలకు సరిపడా మందులు ఇస్తారని అన్నారు. ఎఫ్‌పీసీ కార్యక్రమానికి హాజరైన గర్భిణులు ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా పరిశీలించి గర్భిణులకు సరియైన సమయంలో పోషకాహారం పంపిణీ జరుగుచున్న తీరుని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ప్రతి బుధవారం, శనివారం పంపిణీ చేసే ఐరన్ సిరప్‌ల గురించి తెలుసుకున్నారు. వైద్యులు ఎం.బాలాజీ, మహాత్మా, ఎంఎల్‌హెచ్‌పీ ప్రణవి, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశలు పాల్గొన్నారు.

రేపటి నుంచి వాడపల్లికి ఆర్టీసీ బస్సు

గుడివాడ టౌన్: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రత్యేక బస్సు ఈనెల 22వ తేదీ నుంచి ప్రతి శనివారం నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ జి.రాజేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శనివారం ఉదయం 5 గంటలకు గుడివాడలో ఈ బస్సు బయలుదేరుతుందని, ఉదయం 10 గంటలకు వాడపల్లి చేరుకుంటుంది. శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం అనంతరం బయలుదేరి సాయంత్రం 8 గంటలకు గుడివాడ పట్టణానికి చేరుకుంటుందన్నారు.

23న ఉచిత వైద్యశిబిరం

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెదగొన్నూరు సచివాలయం వద్ద ఈ నెల 23న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. విజయవాడ ప్రముఖ ఆసుపత్రికి చెందిన గుండె, ఊపిరితిత్తులు, నరాల వ్యాధుల వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఎకో, ఈసీజీ వంటి పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అగ్నిమాపక కేంద్రంలో వస్తువుల ప్రదర్శన



గుడివాడ టౌన్: అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ జె.ఆంజనేయులు ఈ ప్రదర్శనను ప్రారంభించారు. అగ్నిమాపక శాఖ చేస్తున్న విధులు, ఉపయోగిస్తున్న వస్తువులు, అందుబాటులో ఉన్న సామగ్రి, ఏ ప్రమాదానికి ఏఏ పరికరాలను ప్రదర్శించారు. పాఠశాలలఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఏ-2 పరీక్షలు ప్రారంభం

ముదినేపల్లి రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఏ–2 పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ప్రశ్నాపత్రాలను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం నుంచి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సీఆర్పీలు తీసుకువచ్చి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. వడాలి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బీఎస్ నాగేశ్వరరావు వడాలి–1, 2, కోమర్రు, పాఠశాలలను సందర్శించి పరీక్షల తీరును, విద్యార్థుల ఓఎమ్మార్ షీట్లను పరిశీలించారు.

వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే అధికారం

కొనసాగుతున్న 'జగనన్నే మా భవిష్యత్తు'



ఆటపాకలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్



లింగవరంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తదితరులు

కైకలూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి విశేష స్పందన వస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఆటపాక, జాన్‌పేట గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే డీఎన్నార్ గురువారం వివరించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో పాలనను, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తేడాను నియోజకవర్గంలోని ప్రజలు గమనించారన్నారు. ఇంటి తలుపులకు, సెల్‌ఫోన్లకు సీఎం జగన్‌ను స్టిక్కర్‌ను గృహసారథులు అంటించారు. ఎంపీపీ అడవి కృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు తమ్మిశెట్టి లక్ష్మి, పెద్దిరాజు, జాన్ విక్టర్, రఫాయేలు, సల్మాన్‌రాజు, ముంగర గోపాలకృష్ణ, దత్తాడ నాగేశ్వరరావు, కొదమల సురేష్, సతీష్, మదన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: వచ్చే ఎన్నికల్లో వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవ్వడం తథ్యమని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. లింగవరం, వలివర్తిపాడు గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం గురువారం నిర్వహించారు. జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వారి అంగీకారంతో సీఎం స్టిక్కర్లను ఇళ్లకు అంటించారు. ఎంపీపీ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ నవరత్నాల పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ వలంటీర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

ఎంపీడీఓ అనగాని వెంకటరమణ

గుడివాడరూరల్: వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో అనగాని వెంకటరమణ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాయంలో గురువారం సాయంత్రం మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం కాల్వలు, ఛానల్స్‌కు నీరు పుష్కలంగా వస్తున్న నేపథ్యంలో మంచినీటి చెరువులను నింపుకోవడంపై దృష్టిసారించాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జి డీఈ అట్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాగునీరు సరఫరాపై పంచాయతీల్లో కార్యదర్శులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇంటికే పరిమితమైన రోగులకు వైద్య పరీక్షలు

కారకంపాడు(మొవ్వ): ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ (ఇంటి వద్దకే వైద్యుడు) విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సీహెచ్ రాజేశ్వరి పిలుపు నిచ్చారు. మొవ్వ మండలం అయ్యంకి పంచాయతీ పరిధిలోని కారకంపాడులో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌తో పాటు 104 వైద్య సేవలను గురువారం అందించారు. ఉదయం నిర్వహించిన వైద్య శిబిరం వద్ద బీపీ, షుగర్ సాధారణ ఇబ్బందులతో బాధపడుతున్న రోగులకు నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. మధ్యాహ్నం నుంచి ఇంటికే పరిమితమైన రోగులను గుర్తించి ఇళ్ల వద్దకే వైద్య బృందం వెళ్లి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ బి.విజయ్‌కుమార్, హెల్త్ విజిటర్ విజయదుర్గ, ఎంఎల్‌హెచ్ పి.సంధ్య, ఏఎన్ఎం కుమారి, డీఈవో కైలా కోమలి ఆశాలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'మిషన్ వాత్సల్య' అనాథ బాలలకు వరం



మాట్లాడుతున్న చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్

మండవల్లి: అనాథ బాలలకు 'మిషన్ వాత్సల్య' పథకం వరమని చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ డైరెక్టర్ జె.రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మండవల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సమావేశ మందిరంలో గురువారం మిషన్ వాత్సల్య పథకంపై కై కలూరు, మండవల్లి ప్రాజెక్ట్ పరిధి లోని నాలుగు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో అనంద్ కుమార్ సమావేశానికి అధ్యక్షత వహించారు. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన, నిరాదరణకు గురైన, నిస్సహాయులు, అనాథలైన 18 ఏళ్లలోపు బాలలకు మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ పథకం ద్వారా ప్రతి నెలా రూ.4,000 ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులను మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పరిశీలించి రాష్ట్ర స్థాయి అధికారులకు మంజూరు కోసం సమర్పించాలన్నారు. ఎంపీడీవో మల్లేశ్వరి, సూపర్‌వైజర్లు కల్పవల్లి, మల్లేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ప్రకృతి వ్యవసాయంతో మేలైన దిగుబడులు

పామర్రు(తోట్లవల్లూరు): ప్రకృతి వ్యవసాయంతో సాగులో మేలైన దిగుబడులు సాధించవచ్చని అవగాహన కల్పిస్తూ బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గురువారం మండలంలోని కుమ్మమూరులో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఉయ్యూరు ఏరువాక కేంద్రం రావెస్ విద్యార్థినులు రైతులకు అవగాహన కల్పించారు.

రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

ముదినేపల్లి రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి నెలా రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, తహసీల్దార్ కే శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రేషన్ డీలర్లు, ఎండీయూ సిబ్బందితో తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ప్రతి కార్డుదారుడికి ఇంటివద్దే నిర్దేశించిన సమయంలో బియ్యం పంపిణీ చేయాలన్నారు. గ్రామ వలంటీర్ల సహకారం తీసుకోవాలని సూచించారు. బియ్యం పంపిణీలో ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

పెదపారుపూడి: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇళ్ల నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామాల వారీగా ఇళ్ల నిర్మాణాల ప్రగతిని పరిశీలించారు. నిర్మాణ పనులపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం నుంచి బిల్లులు వెంటనే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

వేసవి దృష్ట్యా అన్ని గ్రామాల్లో చలి వేంద్రాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గత కొద్ది రోజుల నుంచి ఎండ వేడిమి ఎక్కువగా ఉండటంతో దాహార్తి తీర్చుటానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఎం.నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ మాజీ సభ్యురాలు మృతి

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెదపాలపర్రుకు చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యురాలు కన్నెపోటు సుబ్బమ్మ గురువారం మృతి చెందారు. సుబ్బమ్మ 2014లో జరిగిన ఎన్నికల్లో ఎంపీటీసీ సభ్యురాలిగా గెలుపొందారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైస్సార్ సీపీ నియోజకవర్గ నేత దూలం ఆది వినయ్‌కుమార్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య తదితరులు సుబ్బమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుబ్బమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైఎస్సార్ సీపీ స్థానిక నేతలు బొప్పన ప్రసాద్, మరుగుమాల వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, గంటా శ్రీకాంత్, ప్రసాద్, మేడేపల్లి సతీష్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.